అక్టోబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా, అనంతపురం జె.యన్.టియు స్టేట్ బ్యాంక్ శాఖ వారి అభ్యర్థన మేరకు కళాశాలలో కామర్స్ అసోసియేషన్ మరియు ద్వితీయ భాషల విభాగాలు సంయుక్తంగా "అవినీతి రహిత భారతదేశం – యువత పాత్ర" అనే అంశంపై 21–10–2017న వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు స్టేట్ బ్యాంక్, జె.యన్.టి.యు శాఖవారు నగదు బహుమతులను అందజేస్తారు.

వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీల నిర్వహణా చిత్రమాలిక





*17-10-2017 న కామర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఆహార పదార్థాల ప్రదర్శన మరియు అమ్మకం అనే కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి బి. హేమమాలిని పాల్గొని, న్యాయ నిర్ణేతకు సహకరించారు. ఈ సందర్భంగా పోటీలోపాల్గొన్న విద్యార్థినులు మరియు కామర్స్ విభాగ ఉపన్యాసకులు మరియు న్యాయ నిర్ణేతతో కలిసి ఉన్న చిత్రం.*



మైసూరు యన్.టి.యస్, సి.ఐ.ఐ.యల్ లో తెలుగుపై నిర్వహించిన పరీక్షణ, మూల్యాంకన అనే అంశాలపై జరిగిన 6 రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొని, ప్రశంసా పత్రం అందుంకొంటున్న చిత్రాలు






*4-7-2017 న అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో హిందీ విభాగం వారు నిర్వహించిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశానికి హాజరై, సిలబస్‌ను గురించి, బోధనా విధానంలో అనుసరించవలసిన పద్ధతులను గురించి సభ్యులతో చర్చలు జరుపుతున్న కళాశాల హిందీ విభాగాధిపతి కుమారి. జె.కృష్ణవేణి.*



*నవంబర్ 26 వ తేదీన అనంతపురం శంకర మఠంలో జరిగిన అష్టావధాన కార్యక్రమంలో పాల్గొని 'దత్తపది' పృచ్ఛకునిగా వ్యవహరించిన కళాశాల సంస్కృత విభాగాధిపతి డా॥ కె.కాశీ విశ్వేశ్వర శర్మ.*






తిరుమల తిరుపతి దేవస్థానం వారు అష్టాదశ పురాణ–ఇతిహాస ప్రాజెక్టులో భాగంగా వ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలోని నాలుగు లక్షల శ్లోకాలకు తెలుగు తాత్పర్యంతో ముద్రించడానికి సంకల్పించారు. అందులో భాగంగా స్కాంద పురాణంలో 81 వేల శ్లోకాలలోని కొంత భాగం–రేవా ఖండంలో 181 నుంచి 232 అధ్యాయాలు, నాగర ఖండం నుంచి 1 నుంచి 150 అధ్యాయాలలో మొత్తం 9440 శ్లోకాల అనువాదం పూర్తి చేసిన సందర్భంగా దేవస్థానం వారి నుంచి ప్రశంసా పత్రం తీసుకుంటున్న కళాశాల సంస్కృత విభాగాధిపతి డా॥ కె. కాశీవిశ్వేశ్వర శర్మ.

14–12–2017 న ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి డా॥ సముద్రాల లక్ష్మణయ్య గారి నుండి ప్రశంసా పత్రం స్వీకరిస్తున్న చిత్రం

